## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXV/92/2024

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 15.11.2024 (శుక్రవారం) నుండి 19.11.2024 (మంగళవారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 14 నుండి 24 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు మూడు రోజులలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి తరువాత రెండు రోజులలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 32 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 17 నుండి 23 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- రాష్ట్రంలో అక్కడక్కడ వర్షం కురిసే సూచనలున్నందున రైతులు ఆకాశంలో మేఘాలను గమనిస్తూ ధాన్యంను వర్షం వలన తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.
- కోసిన పంటలను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి లేదా మార్కెట్ కి తరలించి టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.
- కుసుమ, శనగ, ఆవాలు పంటలను నవంబర్ 15వ తేదీ వరకు నాణ్యమైన విత్తనమును వినియోగించుకొని విత్తుకోగలరు.
- వేరుశనగ, బొబ్బర్లు పంటలను నవంబర్ 30వ తేదీ వరకు నాణ్యమైన విత్తనమును వినియోగించుకొని విత్తుకోగలరు.
- మినుములు మరియు పెసర పంటలను డిసెంబర్ 10వ తేదీ వరకు నాణ్యమైన విత్తనమును వినియోగించుకొని విత్తుకోగలరు.
- యాసంగి వరి నారుమళ్ళను నవంబర్ 15వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ మధ్యలో పోసుకోవాలి.
- మొక్కజొన్న, జొన్న మరియు పొద్దుతిరుగుడు పంటలను డిసెంబర్ 31వ తేదీ వరకు నాణ్యమైన విత్తనమును వినియోగించుకొని విత్తుకోగలరు.

**వరి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో కంకినల్లి ఆశించుటకు అనుకూలం. నివారణకు 5 మి.లీ. డైకోఫాల్ లేదా 1 మి.లీ. స్పైరోమేసిఫేన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో గింజమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1మి.లీ. ప్రోపికొనజోల్ + 1మి.లీ. స్పైరోమేసిఫేన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## ప్రత్తి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు
    - పొలం గట్లమీద ఉన్న వయ్యారి భామ కాలిపు నివారించాలి
    - ఎకరాకు 8-10 లింగాకర్షక బుట్టలను అమర్చుట ద్వారా సామూహికంగా రెక్కల పురుగులు బందించడం లేదా ఎకరాకు 4 లిగాకర్షక బుట్టలను అమర్చి వరుసగా 2-3రోజులలో బుట్టకు 7-8 రెక్కల పురుగులు గమనించినట్లయితే నివారణ చర్యలు చేపట్టాలి.
    - నివారణకు 2మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 2.5మి.లీ. క్లోర్ పైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
    - ఈ పురుగు నివారణకు మందుల పిచికారి ఉదయం 10 గంటల లోపు గాని లేదా సాయంత్రం 4గంటల తరువాత చేసుకోవాలి.
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో తెల్ల దోమ ఆశించుటకు అనుకూలం. నివారణకు 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 1మి.లీ స్పైరోమేసిఫేన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

## కంది

- కందిలో ఆకుచుట్టు పురుగు గమనించడమైనది. నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్ఫాస్ 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కందిలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.
    - శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
    - శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
    - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.
    - ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## వేరుశనగ

- వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ. టెబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో ఆకుముడత పురుగు గమనించడమైనది. నివారణకు 2.5మి.లీ. క్లోరిపైరిపాస్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది.  నివారణకు,
  - జల్లెడ ఆకులు ఏరి పురుగులను నాశనం చేయాలి.
  - ఎకరానికి 10-15పక్షి స్థావరాలను ఏర్పర్చుకోవాలి.
  - పురుగులు చిన్నవిగా ఉన్నప్పుడు 5శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.
  - ఎదిగిన లార్వా నివారణకు 1మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.2మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మిరప**

- మిరపలో తెల్ల దోమ గమనించడమైనది.  నివారణకు,
  - పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున అమర్చాలి.
  - 0.3గ్రా. థయోమిథాక్సిం లేదా 0.3మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- **మిరపలో కొమ్మ ఎండు మరియు కాయకుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **మిరపలో కోయినోఫోర కొమ్మకుళ్ళు తెగులు గమనించడమైనది.  నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **మిరపలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.**
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం.  నివారణకు
  - ఎకరానికి 8-10 (నీలం, పసుపు మరియు ఎరుపు రంగు) జిగురు అట్టలను అమర్చాలి.
  - 2మి.లీ. థయాక్లోప్రిడ్ లేదా 2మి.లీ. క్లోర్ ఫెనపిర్ లేదా 2.5మి.లీ. టోల్ ఫెన్ పైరాడ్ లేదా 1.2గ్రా. డైఫెన్ థయూరాన్ మందును 5మి.లీ. 1500పిపియం వేపనూనెతో పాటు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**టమాట**

- టమాటలో పచ్చదోమ మరియు తామర పురుగులు గమనించడమైనది. నివారణకు, 2.0మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పసుపు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పసుపులో దుంప, వేరుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2.5గ్రా. మేఫెనోక్షమ్ మరియు మ్యాంకోజేబ్ లేదా 2గ్రా. కాప్టాన్ లేదా 3గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ మందును మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పసుపులో దుంప తొలుచు ఈగ ఆశించుటకు అనుకూలం. ముందు జాగ్రత్త చర్యగా ఎకరాకు 100కిలోల వేప పిండిని మొక్కల మధ్య వేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పసుపులో ఆకు మచ్చ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.0గ్రా. తయోఫెనేట్ మిథైల్ లేదా 1మి.లీ. ప్రోపికొనజోల్ లేదా 2మి.లీ. హెక్సాకొనజోల్ మందును 1మి.లీ. శాన్ డోవిట్ లేదా ధనువిట్ తో పాటు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**బత్తాయి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బత్తాయిలో ఆకుముడత పురుగు ఆశించుటకు అనుకూలం. ముందు జాగ్రత్త చర్యగా నివారణకు, 5మి.లీ. వేపనూనెను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు 1.5మి.లీ. ప్రోఫెనోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బత్తాయిలో గజ్జి తెగులు ఆశించుటకు భాగా అనుకూలం. నివారణకు
  - తెగులు సోకినా కొమ్మలను, ఆకులను కత్తిరించి కాల్చివేయాలి.
  - 30 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ పది లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.

సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి